మీ వార్త మాకు పంపండి: 92949 92992

11.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 85

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ www.telanganacapitalnews.com

పేజీలు 04



## నీరు నిల్వ కాకుండా చర్యలు

### తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కథనానికి స్పందించిన అధికారులు


**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** 'వ్యాధులకు కేరాఫ్ అడ్రస్ గ్రామాలు' అనే శీర్షికతో బుధవారం తెలంగాణ క్యాపిటల్ న్యూస్ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇళ్ల మధ్యలో చెరువును తలపిస్తున్న ప్రదేశానికి బెజ్జంకి ఎంపీడీవో గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మప్ప పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ మరియు బెజ్జంకి పోలీసులు పలువురు సందర్శించినారు. ఇంటి యజమానులను నీటి ప్రవాహం కింద ఉన్న రైతులను పిలిచి పిలిచి వారితో మాట్లాడి నీరు నిలవకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న నీటిని జెసిబితో కాల్వలను తవ్వించి తీసివేస్తామని కిందన వున్న రైతులు సహకరించాలని ఆయన కోరినారు. అలా కాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని పలువురు కోరగా ఈ విషయమై శాశ్వత పరిష్కారానికి తెలంగాణ క్యాపిటల్ న్యూస్ దినపత్రికలో సూచించిన విధంగా ఊరి చివరలో గల ఊర చెరువు లోకి నీటిని మళ్లించే ఏర్పాట్ల కొరకు ప్రతిపాదనలు పై అధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు. గతంలో బస్టాండ్ నుండి వచ్చే నీటిని కరీంనగర్ వెళ్లే దారికి మళ్లించడం వల్లనే ఈ సమస్య ఉత్పన్నమైందని, తిరిగి ఈ నీటిని బస్టాండ్ వైపు వెళ్లేలా చర్యలు చేపట్టాలని , ఊర చెరువులోకి మళ్లించాలని పై అధికారులకు ప్రతిపాదనలు సైతం పంపడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ వర్షాకాలంలో మాత్రం నీరు నిలవకుండా కింది వైపు కాలువను చేయక తప్పడం లేదని, రైతులు సైతం సహకరించాలని ఆయన కోరారు. బస్టాండ్ ప్రాంతంలో చెత్తకుప్పను తొలగించాలని తెలంగాణ క్యాపిటల్ న్యూస్ లో ప్రచురించిన కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి దానిని తొలగించడం జరిగింది.



## గోరింటాకు పెట్టుకోవాల్సిందే..

వర్షాకాలం జేష్ట మాసంతో ఆరంభం అయ్యి ఆషాడ మాసం వచ్చేసరికి జోరుగా వర్షాలు కురుస్తాయి. అప్పుడప్పుడు వర్షం లో తప్పనిసరి పరిస్థితుల్లో తడవాల్సి వస్తుంది కూడా. రైతులు, రైతు కూలీలు పొలం పనుల కోసం బురద నీటిలోకి వెళ్లాల్సిందే . కాలి, చేతి గోళ్లు దెబ్బ తినడం, బొబ్బలు రావటం గ్రామీణ ప్రాంత వాసులకు సహజం. గోరింట ఆకు వీటి భారి నుండి ఎంతో ఉపశమనం కలిగిస్తుంది.

3



2

## చాపకింద నీరులా.. గంజాయి దందా

- గ్రామాలలో ఏం జరుగుతోంది?
- గంజాయికి బానిస అవుతున్న యువత
- ఆవేదనలో తల్లిదండ్రులు
- భద్రత చర్యల లోపమే అంటున్న తల్లిదండ్రులు
- పోలీసుల నిఘా లోపిస్తుందని ఆవేదన

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు)

చదువుకున్న యువత సరైన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అవరోధించాలని తల్లిదండ్రుల ఆశలను అభాసుపాలు చేస్తూ యువకులు జీవతాలని ఆగం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు.స్మార్ట్ ఫోన్లు వచ్చినప్పటి నుండి యువత ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి ఓవైపు డబ్బులు పోగొట్టుకుంటున్నారు.అలాగే మండలంలో గంజాయి దందా చాపకింద నీరులా జోరుగా సాగుతోంది.రామడుగు మండలంలోని ముఖ్యంగా గోపాల్ రావు పేట, గుండి, వెదిర,రామడుగు గ్రామాలలో జోరుగా గంజాయి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నది. యువతనే టార్గెట్ చేస్తూ సప్లై దారులు రాత్రి వేళల్లో అమ్మకాలు గ్రామ శివారులో అమ్మకాలను చేపడుతుండటం ఆ గ్రామస్తులను విస్మయానికి గురి తీస్తున్నాయి. ఇంట్లో ఉన్న కొడుకు ప్రవర్తనలను గమనిస్తున్న తల్లిదండ్రులు ఇప్పుడు రోదించడం తప్ప మరేమీ చేయలేకపోతున్నారు.



# ఘనంగా శాకాంబరీ ఉత్సవాలు

**వంకాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా బుధవారం అమ్మవారికి వంకాయ మాలలను అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మ వారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ బాధ్యులు మమతా రెడ్డి, ట్రస్ట్ సభ్యుల కోలాట నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# చాపకింద నీరులా గంజాయి దందా



- గ్రామాలలో ఏం జరుగుతోంది..?
- గంజాయికి బానిస అవుతున్న యువత
- ఆవేదన చెందుతున్న తల్లిదండ్రులు
- భద్రత చర్యల లోపమే అంటున్న తల్లిదండ్రులు
- పోలీసుల నిఘా లోపిస్తుందని ఆవేదన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** చదువుకున్న యువత సరైన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అవరోధించాలని తల్లిదండ్రుల ఆశలను అభాసుపాలు చేస్తూ యువకులు జీవతాలని ఆగం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు.స్మార్ట్ ఫోన్లు వచ్చినప్పటి నుండి యువత ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి ఓవైపు డబ్బులు పోగొట్టుకుంటున్నారు.అలాగే మండలంలో గంజాయి దందా చాపకింద నీరులా జోరుగా సాగుతోంది.రామడుగు మండలంలోని ముఖ్యంగా గోపాల్ రావు పేట, గుండి, వెదిర, రామడుగు గ్రామాలలో జోరుగా గంజాయి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నది. యువతనే టార్గెట్ చేస్తూ సప్లై దారులు రాత్రి వేళల్లో అమ్మకాలు గ్రామ శివారులో అమ్మకాలను చేపడుతుండటం ఆ గ్రామస్తులను విస్మయానికి గురి తీస్తున్నాయి. ఇంట్లో ఉన్న కొడుకు ప్రవర్తనలను గమనిస్తున్న తల్లిదండ్రులు ఇప్పుడు రోదించడం తప్ప మరేమీ చేయలేకపోతున్నారు.

**బలయ్యేది అభం శుభం ఎరుగని యువకులే..**

ఇప్పుడు రామడుగు మండలంలో పలు గ్రామాలలో గంజాయి నయా ట్రెండుగా మారింది. సిగరెట్లలో నింపుకొని మరి తాగుతున్నరని దాన్ని స్థానికంగా ఉన్న కొందరు విద్యార్థులని టార్గెట్ చేస్తూ అమ్ముతున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి.ఈ గంజాయి ఎలా ఉంటుందో అని ట్రై చేసి పూర్తిగా యువత కంట్రోల్ తప్పుతున్నారు. సరదాగా మొదలుపెట్టి విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. చదువుకు దూరమై మత్తుకు బానిసై జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. మరి దీనిపై నిఘా పెట్టల్సిన సంబంధిత అధికారులు ఏం చేస్తున్నట్లు అని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తల్లిదండ్రుల పర్యవేక్షణ కరువు**

కొడుకు సజావుగా చదువు సాగుతున్నదని అందరి ముందు కొడుకు తక్కువ కాకూడదని తల్లిదండ్రులు అడిగిందల్లా కొనివ్వటం మొదలుపెట్టారు. ఇదే అదునుగా చూసుకున్న కుర్రాళ్ళు చెడు వ్యసనాలకు అలవాటు పడి గంజాయి అలవాటు పడి బైకు రేసింగ్ లు, త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ చేస్తూ గ్రామాలలో అర్ధరాత్రి అని చూడకుండా తిరుగుతున్నారు. అర్ధరాత్రి వరకు గ్రామాలలో అడ్డాలు వేస్తూ పక్క దారి పడుతున్నారు. ఇందులో విచిత్రం ఏమిటంటే కొన్ని గ్రామాలలో మైనర్ బాలురు కూడా ఇట్టి గంజాయికి అలవాటు పడి తల్లిదండ్రులు చెప్పిన మాటను వినడం తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. గంజాయిని సిగరెట్లలో నింపుకొని మరి తాగుతున్నారని వాదన వినిపిస్తుంది.మరి దీనికి పోలీసులు గ్రామాలలో గస్తీ కాసి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గ్రామాలలో చదువుకునే పిల్లలతో గంజాయిపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి గంజాయికి బానిస అయితే కలిగే నష్టాల గురించి వివరిస్తే కొందరైనా మారే అవకాశం ఉంటుందని తల్లిదండ్రుల ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళలో తిరిగే పెట్రోలింగ్ వాహనాలు ప్రధాన రహదారుల గుండా కాకుండా కాలనీలలో ఉండే కూడళ్ల వద్ద వాహనాన్ని తిప్పితే బాగుండునని కొందరు అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వం గంజాయిని అరికట్టడంలో కంకణం కట్టుకొని మరి పోలీసులతో ప్రత్యేక కార్యక్రమాలను చెపిస్తుంటే ఇక్కడ పోలీసులు పెడచెవిన పెడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు.మరి ఇప్పటికైనా గంజాయి మహమ్మరిపై పోలీసులు ఏమి చర్యలు చేస్తారో వేచి చూడాల్సిందే మరి..!

# అల్ఫోర్స్‌లో డ్రగ్స్ అవగాహన సదస్సు




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ గురించి బుధవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపేందర్ ఏ.సి.పి, ఆర్.ఎన్.సి.సి. కరీంనగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలకు చదువు చేప్పిస్తున్నారు అని అన్నారు. వారి భవిష్యత్తును మరియు వారి తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని డ్రగ్స్కు దూరంగా ఉండాలి అని అన్నారు. ఈ రోజుల్లో ఇంజనీరింగ్ మరియు మెడికల్ కళాశాలల్లో కూడా డ్రగ్స్ చలామణి అవ్వడము శోచనియం అని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లకుండా ఉండాలని వెళ్ళేవారిని నియంత్రించడములో తోడ్పాడాలని అన్నారు. శ్రీ కృష్ణమూర్తి సి.ఐ గారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గ్రామాలల్లో కూడా గంజాయి లభిస్తుంది. అని అన్నారు. దానికి యువత భానిస అవుతందన్నారు. యువకులు వారి జీవితంలో అనుకోని సంఘటనలు జరగడం వలన మత్తుపదార్థాలకు భానిసలు అవుతారు. మొదట అలవాటు అయి తరువాత వ్యసనం మారి వారి యొక్క జీవితం నిర్వీర్యం అవుతుందన్నారు. డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ ఒక మహమ్మారి అని, దానికి జోలికి వెళ్లకుండా ఉండడమే మంచిదన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి ర్యాంకులు సాధించి ఐ.ఐ.టి. ఎన్.ఐ.టి లలో సీట్లు సాధించి కుడా డ్రగ్స్ అనే మహమ్మరికి తలవంచి వారి యొక్క బంగారు భవిష్యత్తును విద్యార్థి దశలోనే సర్వనాశనం చేసుకుంటున్నారు అని అన్నారు. ఈ సందర్భముగా తెలంగాణ ప్రభుత్వము డ్రగ్స్ నియంత్రణ కొరకై తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రి. టౌన్ సి.ఐ శ్రీ జాన్రెడ్డి, అల్ఫోర్స్ కళాశాల ప్రిన్సిపాల్ సి. హెచ్ రాజేశం, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఆయాపై ఫిర్యాదు


**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం 1లో 75 సంవత్సరాల వయవృద్ధురాలు తోడేటి లచ్చవ్వ నిధులు నిర్వహిస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తక్షణమే విదుల నుండి తొలగించాలని కోరుతూ కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు, రేపాక గ్రామానికి చెందిన పోతుగంటి రవి తెలిపారు. అంగన్ వాడీ కేంద్రం ఆయా కు 75 సంవత్సరాల వయస్సు ఉందని, దానికి సంబంధించిన ఓటర్ ఐడెంటిటీ కార్డును సైతం ఆయన జతపరిచి కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విదుల పట్ల నిర్లక్ష్యంగా వహించడమే కాకుండా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలను గర్భస్థ మహిళలను ఇతరత్రా పనులను పట్టించుకోకుండా అంగన్ వాడికి వచ్చిన సరుకులను సైతం తస్కరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

# బీమా చెక్కులు అందజేత




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో కేడీసీసీ బ్యాంకులో సభ్యత్వం నుండి వివిధ కారణాలతో ఇటీవల కాలంలో చనిపోయిన వారి కుటుంబాలకు భీమా చెక్కులను చైర్మన్ కొండూరు రవీందర్రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొండూరు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వివిధ కారణాలతో చనిపోయిన ఐదుగురు సభ్యులకు ఇన్సూరెన్స్ కు సంబంధించిన చెక్కులను అందజేస్తున్నామన్నారు.ఇంటి పెద్దదిక్కులు కోల్పోయిన వారికి ఉడతా భక్తి సాయంగా ఈ డబ్బులు ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్క సభ్యుడు కేంద్ర ప్రభుత్వ పథకాలైనటువంటి ఈ ఇన్సూరెన్స్ పథకాల్లో చేరాలని, అనుకోని పరిస్థితుల్లో ఏమైనా జరిగినట్లయితే, కుటుంబానికి ఆసరా అవుతుందని కోరుతున్నామన్నారు. బ్యాంక్ ఖాతాదారులకు తాము చేయగలగినంత చిన్న చిన్న సహాయం చేసి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కరీంనగర్ ప్యాక్స్ చైర్మన్లు ఏనుగు తిరుపతిరెడ్డి, దేవదాసులు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢంలో గోరింటాకు పెట్టుకోవాల్సిందే..



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి**వర్షాకాలం జేష్ట మాసంతో ఆరంభం అయ్యి ఆషాఢ మాసం వచ్చేసరికి జోరుగా వర్షాలు కురుస్తాయి. అప్పుడప్పుడు వర్షం లో తప్పనిసరి పరిస్థితుల్లో తడవాల్సి వస్తుంది కూడా. రైతులు, రైతు కూలీలు పొలం పనుల కోసం బురద నీటిలోకి వెళ్లాల్సిందే కదా . మరి వర్షాకాలంలో తరచుగా కాళ్ళు, చేతులు గ్రామీణ ప్రాంత ప్రజలకు తడవకుండా రోజంటూ ఉండదు. ఇలాంటి సమయాలలో చర్మవ్యాధులకు గురవడం, కాలి , చేతి గోళ్లు దెబ్బ తినడం, బొబ్బలు రావటం గ్రామీణ ప్రాంత వాసులకు సహజం. గోరింట ఆకు వీటి భారి నుండి ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. ఆషాడమాసం వచ్చిందంటే చాలు గోరింట ఆకు తప్పకుండా మహిళలకు గుర్తుకు వస్తుంది. ఆషాడమాసంలో మహిళలు ఈ గోరంట ఆకును రోటిలో నూరి పెట్టుకుంటారు. ఈ మధ్యన గ్రైండర్ చేస్తున్నారు కూడా. ఆషాడ మాసం ప్రవేశించేసరికి గోరంట ఆకు చెట్లు లేత ఆకులతో నిగనిగలాడుతాయి. ఈ లేత ఆకులతో చేతులు కాళ్లు ఎర్రగా పండుతాయి. ఆషాడ మాసం ప్రవేశించేసరికి వాతావరణం కూడా చల్లబడుతుంది



. ఈ సమయంలో ఎక్కువగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉంది . చేతి కాలివేళ్లకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల, చూడడానికి ఆకర్షణీయంగాను, గోళ్ళు చిట్లిపోకుండా, గోరుచుట్టు లాంటి ఇతరత్రా వ్యాధులు రాకుండా ఉంటుంది.

**కలిగే ప్రయోజనాలు**

గోళ్ళకు రంగునిచ్చే గోరింటాకును నకరంజని అనే మరో పేరుతో కూడా పిలుస్తారు . నేటి ఆధునిక కాలంలో గోరింటాకు పేరుతో కోన్లు, పేస్టులు విరివిగా వస్తున్నాయి . అవి రంగును అందాన్ని ఇస్తాయి తప్ప ఆరోగ్యకరం కాదు. అందులో ఔషధ గుణాలు లేవు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల అందులో ఉండే లాసోన్ అనే సహజమైన రసాయనం వల్ల ఎరుపు రంగు ఏర్పడుతుంది. కానీ మార్కెట్లో దొరికే కోన్లు, పేస్టులతో మాత్రం ఎరుపు రంగును కలిగించే రసాయనాలు కలుపుతుంటారు. వీటివల్ల అలర్జీ ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గోరింట ఆకులే కాకుండా పూలు, వేర్లు , బెరడు, విత్తనాలు కూడా ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. వీటితో శరీరంలోని అలర్జీలను దూరం చేసుకోవచ్చు. బోదకాలు వ్యాధి , ఏనుగు కాలు (లింఫాటిక్ ఫైలేరియాసిస్) దరిచేరదు. ఆటలమ్మ మచ్చలు పోగొట్టాలంటే గోరంట ఆకును బాగా నూరి పోస్తే మంచి ఫలితం వస్తుంది. గోరింట ఆకు ముద్దను తలపై మాడు భాగంలో పెట్టుకుంటే , జుట్టు బలంగా తయారయ్యే అవకాశం తో పాటు వెంట్రుకలు కూడా రాలిపోవు. గోరింటాకు పొడిని కాచిన నూనెలో సైతం తలకు పెట్టుకోవచ్చు. నెత్తికి రంగులు వేసుకోవడం కన్నా గోరింటాకు పెట్టుకోవడం ఉత్తమం. వెంట్రుకలు సైతం త్వరగా తెల్లబడవు. గోరింటాకు బెరడు విత్తనాలు జ్వరాన్ని తగ్గించేందుకు ఉపయోగపడతాయి. విత్తనాలు విరోచనం నియంత్రించే శక్తి ఉంది. ఈ మధ్యన కిట్టి పార్టీలలో సైతం గోరింట ఆకు వేడుకలు సంబరంగా చేసుకోవడం జరుగుతుంది. ఈ మధ్యన పెళ్లిళ్లలో సైతం మెహందీ పార్టీ అని ఏర్పాటు చేసి, కోన్లు, పేస్టులు పెట్టుకోవడం జరుగుతుంది. ఏది ఏమైనా ఇన్ని లాభాలు ఉన్నా గోరింటాకును మాత్రం పెట్టుకోవడం మరవకండి మహిళలు.

## కెకె పుట్టినరోజు వేడుకలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ముస్తాబాద్:** ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షు లు గజ్జలరాజు అధ్యక్షతన సిరిసిల్ల నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మ హేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మా ట్లాడుతూ తెలంగాణ యువనికపై చెరగని సంతకం మహేందర్ అన్న అని త్యాగాల పుటలతో నిండిన ఉద్యమ చరిత్ర మహేం దర్ అన్నదని అన్నారు.పదునైన కంఠంతో, పడి లేచిన కెరటంలా దూసుకొచ్చే ఆయన మాటలు నేటికీ అగ్గి రవ్వలై ఎగిసిపడుతా యని తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలై నిలుస్తాయని యుద్ధంలో ఒక్కసారి గెలిస్తే లక్ష్యం పూర్తయినట్టు కాదు. ఓడిపోయినం త మాత్రాన యుద్ధం ముగిసినట్టు కాదు. కానీ ఓడిపోయినా మొండి కత్తితో యుద్ధం నడిపించగల పవర్ ఫుల్ లీడర్ కెకె మహేందర్ రెడ్డి అని పలువురు నాయ కులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుండం నర్సయ్య, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,జిల్లా నాయకులు పెద్దిగారి శ్రీనివాస్ , వుచ్చిడి బాల్రెడ్డి, వెలుముల రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు, సెల్ తలారి నరసయ్య బీసీ నాయకులు ఆగుల్ల రాజేశం, శీల ప్రశాంత్, దిటి నరసింహులు, ముచ్చర్ల శ్రీనివాస్ , బొందుగుల దేవి రెడ్డి, మాజీ కోఆప్షన్ మమ్మద్ షాదుల్, యూత్ అధ్యక్షుడు రంజాన్ నరేష్, ఎన్ఎస్ న్యూ ఐ అధ్యక్షులు మిడిదొడ్డి భాను, యారేటి కరుణాకర్, జగ్గ నరేష్, తళ్ల విజయ్, కొప్పు రమేష్, గుడి చైర్మన్ ఎలుసాని దేవయ్య, బల్సనీ శ్రీనివాస్, మామిండ్ల ఆంజనేయులు, కొండాపూర్ గంత రాజు,చిప్పలపల్లి రాజలింగం, వెంకటరవు పల్లె రాజిరెడ్డి,గూడెం రమేష్, మద్దికుంట కొండయ్య, పోతారం నవీన్ ,సోషల్ మీడియా వంశీ, వడ్ల కొండ భరత్, నవీన్ నయీమ్, సద్ది మధు,మచ్చ కొండయ్య, నల్ల బుచ్చయ్య,వేణు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు సమస్యలను పరిష్కరించండి..

**వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సదానందం**

**హైకోర్టు న్యాయమూర్తికి వేములవాడ లాయర్ల వినతి**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ కోర్టుకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జ్, హైకోర్టు న్యాయమూర్తి రాధా రాణి కి బుధవారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం న్యాయవాదులతో కలిసి వినతి పత్రం అందించి, సమస్యలను వివరించారు. అనంతరం శాలువా కప్పి రాజన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ వేములవాడ రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్ లో భాగమైన కోనరావుపేట మండలం ప్రస్తుతం సిరిసిల్ల కోర్టు పరిధిలో ఉన్నందున దానిని వేములవాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎక్కువగా కేసులు ఉన్నందున అదనపు కోర్టు ఏర్పాటుకు, అలాగే ప్రస్తుతమున్న కోర్టు భవనంపైన మొదటి అంతస్తు నిర్మాణములకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించాలని, అసోసియేషన్ హాల్ ను సబ్-కోర్టుకు ఇచ్చినందున, కోర్టులో న్యాయవాదుల సంఖ్య పెరిగినందున, కోర్టులోని తూర్పువైపున ఉన్న ఖాళీ స్థలములో గదులను నిర్మించడానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు. దీనికి హైకోర్టు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, వేముల సుధాకర్ రెడ్డి,పొత్తూరి అనిల్ కుమార్ ,నక్క దివాకర్ , గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సంపత్, సంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, ఉన్నారు.





## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలంలోని వెలిచాల (గుడ్డెలుగులపల్లె) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఉప్పు వెంకటేష్ తల్లి ఉప్పు వీరమ్మ ఇటీవలె మృతి చెందడం జరిగింది. ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు  పరామర్శించడం జరిగింది.



### ప్రమాదమని గుర్తించినా

# పట్టించుకోరే..?

- విద్యుత్ అధికారుల తీరుతో భయాందోళనలో కాలనీవాసులు
- ఎప్పుడు విరిగి పడుతుందో తెలియని పరిస్థితి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** ప్రమాదమని గుర్తించారు కానీ నూతన స్తంభం ఏర్పాటు చేసి పట్టించుకోకుండా ఉన్న విద్యుత్ అధికారుల తీరును చూసి వాహనదారులు నవ్వుకుంటున్నారు. రామడుగు మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో వారసంత నుండి ప్రభుత్వ ఆసుపత్రికి  కి వెళ్లే మూలమలుపు మీద పాత విద్యుత్ స్తంభం కొద్దిగా వంగడంతో ప్రమాదంగా ఉన్నదని విద్యుత్ అధికారులు గుర్తించి దాని పక్కన మరో స్తంభాన్ని ఏర్పాటు చేశారు. కానీ రోజులు గడుస్తున్న కనెక్షన్ ఇవ్వడంలో అలసత్వం ఎందుకు వహిస్తున్నారని విద్యుత్ అధికారులు తీరుపై కాలనీవాసులు మండిపడుతున్నారు.వర్షాల నేపథ్యంతో స్తంభం కింద పడిపోయే ప్రమాదం ఉన్నదని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. గాలి దుమారాల నేపథ్యంలో స్తంభం విరిగిపడే ప్రమాదం ఉన్నది కావున ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ప్రమాదం జరగకముందే నూతనంగా ఏర్పాటు చేసిన స్తంభానికి కనెక్షన్ ఇవ్వాలని వాహనదారులు, కాలనీవాసులు కోరుతున్నారు. మరి దీనిపై విద్యుత్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.




## వన మహోత్సవంలో విప్

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:  ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని 15 అవార్డు బాలనగర్ లో  కౌన్సిలర్ కవిత సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఆయన మొక్కలు నాటారు. అనంతరం కౌన్సిలర్ ఇంట్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తేనీటి విందులో పాల్గొన్నారు.15వ వార్డు అంగన్ వాడి  కేంద్రాన్ని అద్దె భవనంలో  కొనసాగిస్తున్నారని సొంత భవనం ఉన్నప్పటికీ భవన నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయని వెంటనే భవనానికి పూర్తిగా నిర్మాణ పనులు చేయించి అంగన్వాడి కేంద్రాన్ని సొంత భవనంలోకి మార్చాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కౌన్సిలర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్  చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తోపాటు కౌన్సిలర్లు ఉన్నారు



## ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ పై వెలుతున్న ఉపాధ్యాయులకు మరియు బదిలీపై కొత్తగా పాఠశాలకు ఉపాద్యాయులకు ఆహ్వానం పలుకుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు  బోయిని తిరుపతి  ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్  గొడిశెల జితెందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కరివెద స్వప్న కర్ణాకర్ రెడ్డి,స్కూల్ కమిటి మాజీ చైర్మేన్ ఎలవేణి రమేశ్ లు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా కేకే జన్మదిన వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, తంగళ్లపల్లి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలన ఘనంగా నిర్వహించారు. తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మార్కండేయ టెంపుల్ హాల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో గల వృద్ధ ఆశ్రమం లో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే.కే మహేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, ముందు ,ముందు మరింత ఎదిగి సమాజ శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఎప్పటికీ తామందరం మహేందర్ రెడ్డి వెం టే ఉంటూ వారి నాయకత్వంలో ముందుకు సాగుతామని



అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కె కె మహేందర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.